www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | శుక్రవారం, 26 ఆగస్టు 2022 | ఎడిటర్ : గోసుకొండ పృద్విరాజు | సంపుటి - 07, సంచిక-134 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## కంఠంలో ప్రాణం ఉండగా తెలంగాణను ఆగం కానివ్వను



- ఇష్టపడి కష్టపడి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మనది
- ఎవరో వచ్చి దీన్ని నాశనం చేస్తుంటే ఊరుకునేది లేదు
- ప్రజల అండదండలు ఉన్నంత వరకు కొట్లాడుతూనే ఉంటా
- రంగారెడ్డి కలెక్టరేట్ ప్రారంభంలో సిఎం కెసిఆర్ ఉద్ఘాటన
- కేంద్రంలోని బిజెపిని సాగనంపాలి
- తెలంగాణ కీలక భూమిక పోషించాలి
- కృష్ణా జలాల వాటా తేల్చడంలో బిజెపి విఫలం
- బిజెపిని దించితేనే మనం బాగు పడతాం
- తెలంగాణలో రైతు సంక్షేమ పథకాల్లో తెలంగాణ నంబర్ వన్
- రంగారెడ్డి కలెక్టరేట్ ప్రారంభంలో సిఎం కెసిఆర్

- కేంద్రంలోని బిజెపిని సాగనంపాలి
- తెలంగాణ కీలక భూమిక పోషించాలి
- కృష్ణా జలాల వాటా తేల్చడంలో బిజెపి విఫలం
- బిజెపిని దించితేనే మనం బాగు పడతాం
- తెలంగాణలో రైతు సంక్షేమ పథకాల్లో తెలంగాణ నంబర్ వన్
- రంగారెడ్డి కలెక్టరేట్ ప్రారంభంలో సిఎం కెసిఆర్



**రంగారెడ్డి, ఆగస్ట్ 23 (సమ సమాజం):** నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం కానివ్వను..అలాగే దీని అభివృద్ధిని వెనక్కి వెళ్లనివ్వనని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఇష్టపడి కష్టపడి అభివృద్ధి చేసుకుంటున్నామని అన్నారు. ఈ రాష్ట్రాన్ని కాపాడేందుకు సర్వశక్తులను ధారపోస్తానన్నారు. నా బలగం ప్రజలే. మీ అండదండలు, ఆశీర్వచనం ఉన్నంత వరకు తనకేం కాదని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించిన అనంతరం కేసీఆర్ ప్రసంగించారు. ఒక ఇల్లు కట్టాలంటే చాలా సమయం ఏర్పడుతుంది. రాష్ట్రం ఏర్పడాలంటే చాలా సంవత్సరాలు పడుతుంది. ప్రాజెక్టు కట్టాలంటే చాలా సమయం పడుతుంది. మూఢనమ్మకాలు, పిచ్చితో, ఉన్మాదంతో వాటన్నింటిని రెండు మూడు రోజుల్లో కూలగొట్టొచ్చు. ఎంత కష్టమైతది. శిథిలమైపోతది. 58 ఏండ్లు తెలంగాణ కోసం కొట్లాడం. అలా కొట్టాడి తెచ్చుకున్న తెలంగాణ ఆగం కాకుండా ఉండాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బెంగళూరు సిటీ సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరొందింది. అక్కడి ప్రభుత్వాలు చాలా కష్టపడి ఒక వాతావరణాన్ని నిర్మాణం చేశారు. 30 లక్షల మందికి ఐటీలో ప్రత్యక్షంగా ఉద్యోగాలు దొరకుతున్నాయి. ఈ సంవత్సరం మన కంటే తక్కువ ఉద్యోగాల కల్పన జరిగింది. తెలంగాణ ఒక లక్షా 55 వేల ఉద్యోగాలు ఇచ్చింది. కానీ బెంగళూరులో ఈ ఏడాది ఏడెనిమిది వేల ఉద్యోగాలు తగ్గిపోయాయి. అక్కడ వాతావరణాన్ని కలుషితం చేశారు. అలాంటి వాతావరణం తెలంగాణలో, హైదరాబాద్‌లో రావాలా? మన పిల్లలకు ఉద్యోగాలు రాకుండా పోవాలా? ఆలోచించాల్సిన అవసరం ఉందని కేసీఆర్ హెచ్చరించారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణకే బంగారు కొండగా మారిందని కేసీఆర్ పేర్కొన్నారు. ఎకరం భూమి ఉన్న వ్యక్తి కూడా పెద్ద కోటీశ్వరుడు. ఈ

2వ

## జర్నలిస్టులకు సుప్రీంలో ఊరట



- ఇళ్ల స్థలం కేసులో సానుకూల తీర్పు
- వారికి కేటాయించిన స్థలంలో ఇళ్లు కట్టుకునేలా ఆదేశాలు
- తీర్పును స్వాగతిస్తూ సిజెఐకి మంత్రి కెటిఆర్ కృతజ్ఞతలు
- ప్రభుత్వం ముందుకు వెళ్లడానికి తీర్పు దోహదపడుతుందని వెల్లడి
- సుప్రీం సిజెఐకి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్ట్ సంఘాలు

2వ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (సమ సమాజం):** జర్నలిస్టులకు హైదరాబాద్‌లో ఇళ్లస్థలాల కేటాయింపు విషయంలో సుప్రీంకోర్టులో ఊరట లభించింది. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు, నిర్మాణానికి సుప్రీంకోర్టు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్ జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్నారు. జర్నలిస్టులు, బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులకు ఇళ్లస్థలాల కేసులో విచారణ జరిగింది. జర్నలిస్టుల వ్యవహారాన్ని బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులతో ముడిపెట్టకూడదని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. ఈ మేరకు జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ.. జర్నలిస్టులకు 12 ఏళ్ల క్రితం ప్రభుత్వాన్ని స్థలాన్ని కేటాయించింది. ఐఏఎస్, ఐపీఎస్‌ల గురించి నేను మాట్లాడటం లేదు. ఓ చిన్న జర్నలిస్టు ఎందుకు ఇబ్బందిపడాలి. రూ.8వేల నుంచి రూ.50వేల వరకు జీతం తీసుకునే 8వేల మంది జర్నలిస్టుల అభ్యర్థనను పరిగణలోకి తీసుకుంటున్నాం. వారికి భూమి కేటాయించారు. కానీ అభివృద్ధి చేయలేదు. వారంతా కలిసి స్థలం కోసం రూ.1.33 కోట్లు డిపాజిట్ చేశారు. జర్నలిస్టుల స్థలాన్ని వారు స్వాధీనం చేసుకోవడానికి మేం అనుమతి స్తున్నాం. వారి స్థలంలో నిర్మాణాలు కూడా జరుపుకోవచ్చు.

## రాజాసింగ్ ను జైలుకు పంపాల్సిందే

### ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్

- రాజా సింగ్ కు మరోసారి నోటీసులు జారీ
- 41 సీఆర్‌పీసీ కింద కేసులు నమోదు
- నోటీసులపై రాజాసింగ్ ఆగ్రహం



**హైదరాబాద్, ఆగస్ట్ 23 (సమ సమాజం):** రాజాసింగ్ పై కేసు నమోదు చేసి, జైలుకు పంపాల్సిందే అని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. ఇటీవలే రాజా సింగ్ విడుదల చేసిన విడియో రిలీజ్ చేయడం వల్ల ముస్లింల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజా సింగ్ మహుమద్ ప్రవక్తపై అభ్యంతర

2వ

## యాత్రల పేరుతో రెచ్చ గొడుతున్నారు

- ట్రిపుల్ ఐటీ విద్యార్థులను రెచ్చగొట్టొద్దు
- విద్యార్థులు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దు
- మంత్రి సత్యవతి రాథోడ్ ఆవేదన



**హైదరాబాద్, ఆగస్ట్ 23 (సమ సమాజం):** ట్రిపుల్ ఐటీ విద్యార్థులను యాత్రల పేరుతో రెచ్చ గొడుతున్నారని మండిపడ్డారు. మంత్రి సత్యవతి రాథోడ్. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆందోళన పడాల్సిన పని లేదని, చిన్న చిన్న సమస్యలుంటే పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. చిన్న విషయాల కోసం పోయి ట్రిపుల్ ఐటీ విద్యార్థులు భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని సూచించారు. డిమాండ్లను తీర్చేందుకు పని చేస్తున్నామని అన్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. ట్రిపుల్ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థి చనిపోవడం భాదకరమని ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు

2వ

## కేసీఆర్ కుటుంబ అవినీతిపై దేశవ్యాప్తంగా చర్చ

- మేధావులు నిర్బంధాలను గమనించాలి
- తెలంగాణను శ్రీలంకలా మార్చేసే కుట్ర
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్



**హైదరాబాద్, ఆగస్ట్ 23 (సమ సమాజం):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు తెలంగాణలో ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. మరోవైపు.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రపై సస్పెన్స్ కొనసాగుతుంది. హైకోర్టు నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్.. కేసీఆర్ సర్కార్‌పై మరోసారి విరుచుకుపడ్డారు. బండి సంజయ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన సీఎం కేసీఆర్.. శాంతి భద్రతల సమస్యను సృష్టించడం సిగ్గుచేటు. తెలంగాణను శ్రీలంకలా మార్చేస్తున్నారు. మేధావులు నిర్బంధాలను గమనించాలి. కేసీఆర్ కుటుంబ అవినీతిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ప్రజల దృష్టి మళ్లించేందుకే టీఆర్ఎస్ గందరగోళం సృష్టిస్తోంది. మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు టీఆర్ఎస్ కుట్ర చేస్తోంది. టీఆర్ఎస్, ఎంఐఎం కుట్రలను ప్రజలు గమనించాలి. మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఎంఐఎం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోంది. అన్ని మతాల వాళ్లు బాగుండాలని బీజేపీ కోరుకుంటుంది' అని తెలిపారు.

## ఎలాంటి పెగాసస్ స్పైవేర్ గుర్తించలేదు



- స్పష్టం చేసిన సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం
- విచారణకు కేంద్రం సహకరించలేదని చీఫ్ జస్టిస్ వివరణ

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (సమ సమాజం):** దేశ రాజకీయాలకు ఓ కుదుపుకుదిపేసిన పెగాసస్ స్పైవేర్ పై సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కమిటీ తన రిపోర్టును ఈ రోజు సుప్రీంకోర్టుకు అందచేసింది. దీనిపై సీజేఐ ఎన్వీ రమణ నేతృత్వంలోని ధర్మాసనం ఈ రోజు విచారించింది. 29 ఫోన్లను పరిశీలించగా.. 5 ఫోన్లలో మాల్‌వేర్‌లు గుర్తించావని..అయితే పెగాసస్ స్పైవేర్ కు సంబంధించి ఎలాంటి రుజువు లేదని చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ పేర్కొన్నారు. అయితే ఈ విచారణ సమయంలో భారత ప్రభుత్వం తమకు సహకరించలేదని కమిటీ సుప్రీంకోర్టుకు వెల్లడించింది. రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తల ఫోన్లను ట్రాప్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వ పెగాసస్ స్పైవేర్ ను ఉపయోగిస్తోందని విపక్షాలు ఆరోపించిన నేపథ్యంలో సుప్రీం కోర్టు సాంకేతిక కమిటీని ఏర్పాటు

2వ

## తెలంగాణను అప్పులకుప్పగా మార్చారు

### మలి ఉద్యమం రాబోతుందన్న రాజగోపాల్ రెడ్డి



**యాదాద్రి, ఆగస్ట్ 23 (సమ సమాజం):** టీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ 23వేల మంది వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తుంటే.. ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల రీడిజైన్లతో ఆంధ్ర కాంట్రాక్టర్లకు లక్షల కోట్లు కట్టబెట్టారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతు వేదికలు నిరుపయోగంగా మారాయ న్నారు. తెలంగాణలో మలి ఉద్యమం రాబోతోందని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ఖాళీ చేశానని సీఎం కేసీఆర్ సంబర పడుతున్నారని, పులిలాంటి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేటప్పుడు ఒకింత బాధకలిగిందని అన్నారు. కానీ నిరంకుశ పాలన సాగిస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదోయడం కేవలం బీజేపీతోనే సాధ్యమని పార్టీ మారినట్లు పేర్కొన్నారు. తాను అమ్ముడుపోయానని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని అన్నారు. అమ్ముడు పోవాలనుకుంటే కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది ఎమ్మెల్యేలు వెంట వెళ్లే వాడినని అన్నారు. నియోజక వర్గంలోని పలు సమ స్యలను పరిష్కరించాలని సీఎం కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఎన్నిసార్లు అడిగినా ఇవ్వలేదన్నారు. నియోజకవర్గ సంక్షేమం, అభివృద్ధి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కోసమే తాను రాజీనామా చేశానని తెలిపారు. తాను రాజీనామా చేయగానే ప్రభుత్వం దిగి వచ్చి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేస్తుందని తెలిపారు. తాను చచ్చేదాకా మునుగోడు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగానే పోటీ చేస్తానని భరోసా ఇచ్చారు.

## గ్రామకంఠ భూములకు శాశ్వత పరిష్కారం

- చట్టబద్ధత కల్పించి, క్రయ విక్రయాలకు అవకాశం
- సిఎం పరిశీలనలో ఉందన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్



**హైదరాబాద్, ఆగస్ట్ 23 (సమ సమాజం):** రాష్ట్రంలో గల అన్ని గ్రామాల్లోని గ్రామ కంఠం భూములకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నది. గ్రామ కంఠంలోని భూ యజమానుల భూములు గుర్తించి, వాటికి చట్టబద్ధత కల్పించి, క్రయ విక్రయాలకు కూడా వీలు కలిగే విధంగా రికార్డులు కల్పించడమే లక్ష్యంగా సీఎం సమీక్షలు నిర్వహిస్తున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. రాజేంద్ర నగర్ ఎన్ఐఆర్‌డిలో ఈ విషయమై డీపీఓలు, ఎంపీడీవోలు ఇతర అధికారులు, సర్పంచ్‌లతో

2వ

## పాతబస్తీలో పరిస్థితి ప్రశాంతం

### పోలీసులు చర్యలతో కర్ఫ్యూ వాతావరణం

### అప్రమత్తంగా ఉండడంతో పరిస్థితి అదుపు

**హైదరాబాద్, ఆగస్ట్ 23 (సమ సమాజం):** బీజేపీ బహిష్కృత ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలతో నిరసనల హోరుతో చెలరేగిన పాతబస్తీ లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొంది. ఆందోళనలు, నిరసనలు తగ్గాయి. చార్మినార్ వద్ద షాపులు తెరుచుకున్నాయి. రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భద్రత ఏర్పాటు చేశారు. ఓల్డ్ సిటీ వ్యాప్తంగా షాపులు తెరుచుకున్నాయి. అయితే గురువారం కూడా ఓల్డ్ సిటీలో సాయంత్రం నుంచి ఆంక్షలు కొనసాగనున్నాయి. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ అరెస్టయి.. అంతలోనే బెయిల్‌పై బయటకు రావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. మంగళవారం ఉదయం రాజాసింగ్ అరెస్టుతో కాస్త శాంతించిన పరిస్థితి.. మంగళవారం రాత్రి నుంచి మళ్లీ ఉద్రిక్తంగా మారింది. ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు మంగళవారం అర్ధరాత్రి నుంచి మళ్లీ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో నిరసనలు, ఆందోళనలతో హోరెత్తించారు. రాజాసింగ్‌కు, బీజేపీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ... నల్ల జెండాలతో ర్యాలీలు నిర్వహించారు. తమ మనోభావాలను దెబ్బతీసేలా రాజాసింగ్ వ్యవహరిస్తున్నా.. పోలీసులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవట్లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పాతబస్తీలో కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. పోలీసులు పూర్తి స్థాయిలో ఓల్డ్ సిటీని తమ అధీనంలోకి

2వ

# సంపాదకీయం

## ఉచితాలు ఆర్థిక దివాళా తీసేవిగా ఉండరాదు !

రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిన దరిమిలా అన్ని రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని... ఉచితాలపై స్వయం నియంత్రణ పాటిం చాలి. ఉచిత పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడిముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపాలి. అదే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటిం చాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరిం చాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. అప్పుడే రాజకీయ పార్టీలకు కళ్లెం వేయగలం. ప్రజలే ఈ విషయంలో సమర్థ నిర్ణయం తీసుకోవాలి. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ధి పొందు తున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేయాలంటూ భాజపా నేత అశ్వినీకుమార్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై సీజేఐ మంగళవారం సుమారు గంటపాటు వివిధ పక్షాల వాదనలు విన్నారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, వికాస్‌సింగ్, అభిషేక్ సింఘ్వి, గోపాల్ శంకర్ నారాయణ న్‌ల వాదనలను పరిగణనలోకి తీసుకున్నారు. పార్లమెంటులో చర్చకు ఒక నేపథ్యం ఉండాలి కనుక దాని కోసం తాను ఈ చర్చను ప్రారంభించి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని భావించానని అన్నారు. తన మనసులో ఉన్న భావాలను చర్చ కోసం చెబుతున్నట్లు సిజెఐ వెల్లడించారు. ఎన్నికల సంఘం, ఆర్థిక సంఘం సభ్యులు, ప్రతిపక్ష, అధికార పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు, ఇతర నేతలతో కమిటీ ఏర్పాటు చేయాలని వివిధ పక్షాల న్యాయవాదులు సూచిస్తున్నట్లు వెల్లడించినా అనుమానాలు ఉన్నాయన్న విషయాన్ని కుండబద్దలు కొట్టారు. వాటన్నింటికీ ఓకే చెప్పినప్పటికీ ఆ కమిషన్‌కు ఎవరు నేతృత్వం వహించాలన్నదే ప్రశ్న ఉదయించింది. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు రెండింటినీ దృష్టిలో ఉంచుకొని సూచనలు చేస్తారేమోనన్న ఉద్దేశంతో ఉచిత పథకాలపై చర్చ మొదలు పెట్టానని కూడా తెలిపారు. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి చట్టం చేస్తారేమోనని భావించి, కమిటీ, కమిషన్ ఏర్పాటు లాంటి విషయాల గురించి ఆయన ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలికారు. దీంతో ఇప్పుడు పార్లమెంట్ దీనిని స్వీకరించడం ద్వారా చర్చ చేయాల్సి ఉంది. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం ఉండకపోవచ్చు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బుల గురించి ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చున్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి పనికొచ్చే వివిధ రకాల పరికరాలు అందచేస్తుంటారు. ఆ మాత్రం వస్తువులను వారు కొనుక్కోలేరా అని పట్టణ ప్రజలు పెదవి విరుస్తారు.కానీ గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అందువల్ల వాటి గురించి చర్చించలేం. ఇన్ని కోట్లమంది ప్రజల భవిష్యత్తును ఒక కమిటీ నిర్దేశిస్తుందని కూడా అనుకోవడానికి లేదని జస్టిస్ ఎన్‌వి రమణ కూడా అభిప్రాయపడ్డారు. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ఆ సమయంలో ఎవరైనా తమకు అన్యాయం జరుగుతోందని అనకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా ఉంది. రాష్ట్రాలు ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధత కు లోబడి ఉండాలి. కొన్ని పథకాలు ఇంకా అవసరం. పేదలను ఆదుకు నేంత వరకు వాటి అమలులో ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ ఓట్లను రాబట్టేలా చేస్తున్న పథకాలపైనే అభ్యంతరాలు ఉన్నాయి. ప్రతి చట్టంపై న్యాయసమీక్ష చేసే అధికారం కోర్టుకు ఉంటుంది. ఇకపోతే ఎన్నికల సమయంలో పంచే ఉచితాలు నేరం కాబట్టి ఆ అంశం గురించి కేంద్ర ఎన్నికల సంఘం చూసుకోవాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజసమా కాదా అన్నదే ముఖ్యం. అలా కాకుండా ప్రభుత్వాలు సాధారణంగా అమలుచేసే పథకాల గురించి అయితే పెద్దగా చర్చించాల్సిన అవసరం లేదు. పెన్షన్లు తదితర అంవాలు ఈ కోవలోకి వస్తాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బేరీజు వేసుకోవాలే తప్ప అప్పులతో పథకాల అమలును ఆపగలగాలి. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముక్యం కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పోవాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ఎలాంటి పెగాసస్ స్పైవేర్ గుర్తించలేదు

**(మొదటి పేజి తరువాయి)** చేసింది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ ఆర్వీ రవీంద్రన్ పర్యవేక్షణలో కమిటీ నివేదిక రూపొందించింది. ఈ నివేదికను మూడు భాగాలుగా సమర్పిస్తున్నట్లు సుప్రీంకోర్టు పేర్కొంది. నివేదికలోని ఒక భాగాన్ని పబ్లిక్ గా ఉంచతామని సీజేఐ తెలిపారు. అయితే పూర్తి నివేదికను పూర్తిగా పబ్లిక్ డొమైన్ లో ప్రచురించవద్దని కమిటీ కోరింది. పూర్తి నివేదిక పరిశీలించకుండా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేసును నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. ఇజ్రాయిల్ కు చెందిన ఎన్ఎస్ఓ గ్రూప్ డెవలప్ చేసిన స్పైవేర్ ను ఉపయోగించి ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తల ఫోన్లను కేంద్ర ప్రభుత్వం స్నూప్ చేస్తుందని కాంగ్రెస్ తో పాటు ఇతర ప్రతిపక్షాలు ఆరోపించాయి. దీంతో ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరడంతో కమిటీని నియమించింది. "ది వైర్" వార్తా పోర్టల్ భారత్ లోని 142 మంది కన్నా ఎక్కువ మందిని లక్ష్యంగా చేసుకుని పెగాసస్ స్పైవేర్ ను ఉపయోగించారని పేర్కొంది. ఈ జాబితాలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్, ఇద్దరు కేంద్ర మంత్రులు, మాజీ ఎన్నికల కమిషనర్, ఇద్దరు సుప్రీంకోర్టు రిజిస్ట్రార్లు, మాజీ న్యాయమూర్తి , 40 మంది పాత్రికేయులు ఉన్నారని పేర్కొంది. దీంతో ఒక్కసారిగా దేశ రాజకీయాల్లో పెగాసస్ రచ్చ మొదలైంది.

# రాజాసింగ్ ను జైలుకు పంపాల్సిందే

**(మొదటి పేజి తరువాయి)** వ్యాఖ్యలు చేశాడని పేర్కొన్నారు. దానీ ప్రభావంవల్లే ఇప్పుడు పాతబస్తీలో నిరసనలు వెల్లువెత్తాయని మండిపడ్డారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణలో ప్రశాంత వాతావరణం ఉండేదని, ఇప్పుడు బీజేపీ వల్ల ప్రశాంతంగా ఉన్న నగరం అశాంతి నెలకొందని ఆరోపించారు. రాజా సింగ్ పై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. రాజా సింగ్ భవిషత్ లో ఇలాంటి వాక్యలు చేయకుండా ఉండాలంటే అతని పై కేసు లు నమోదు చేసి జైల్ పంపాలని డిమాండ్ చేశారు. ఓ ప్రజా ప్రతినిధి అయి ఉండి రాజా సిగ్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి వాఖ్యలు చేయకుండా ఉండాలంటే తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ స్పందించి రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కోరారు. అయితే.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వీడియోలో ఏ మతాన్ని కించపరచలేదని స్పష్టం చేశారు. కాగా.. కోర్టు పరిమితుల దృష్ట్యా ఎక్కువగా మాట్లాడలేదని.. మిగతా పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులను న్యాయపరంగా ఎదుర్కుంటానని స్పష్టం చేశారు. తను వీలైనంత త్వరగా షోకాజ్ నోటీసులపై సమాధానం ఇస్తానని తెలిపారు.. తన వివరణతో పార్టీ సంతృప్తి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆపార్టీ తనను వదులుకోదని అనుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్? పై తనకు పూర్తి నమ్మకముందని అన్నారు.

# జర్నలిస్టులకు సుప్రీంలో ఊరట

**(మొదటి పేజి తరువాయి)** ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీలకు సంబంధించిన మిగతా కేసును ఇంకో బెంచ్ ముందు లిస్ట్ చేయాలని సీజేఐ ఎన్వీ రమణ ఆదేశించారు. ఈ నేపథ్యంలో.. తెలంగాణ జర్నలిస్టు సంఘం దీర్ఘకాలిక డిమాండ్‌ను పరిష్కరించినందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణకు మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది తెలంగాణ ప్రభుత్వం పాత్రికేయ మిత్రులకు తమ వాగ్దానాన్ని నెరవేర్చడంలో సహాయపడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు.తెలంగాణ జర్నలిస్టుల నివాసాల కోసం సుప్రీంకోర్టులో ఈ కేసు త్వరగా పరిష్కారమయ్యేందుకు ప్రభుత్వం తరపున వ్యక్తిగతంగా చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావుకి తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ టీయూడబ్ల్యూజే అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీసాగర్ లు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జర్నలిస్టుల కోసం.. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసును పరిష్కరించినందుకుగాను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ ధర్మాసనానికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్న జర్నలిస్టుల కుటుంబాలకు ఇది తెలంగాణ ప్రభుత్వ కృషి ద్వారా అందిన తీపి కబురు అని అల్లం నారాయణ అన్నారు. అలాగే, జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు విషయంలో కృషి చేసి, చొరవ తీసుకున్న మంత్రి కేటీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఇండ్ల సమస్యను పరిష్కరించినందుకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణకు మంత్రి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులో తుది తీర్పు వెల్లడించినందుకు సీజేఐకి ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నట్లు మంత్రి కేటీఆర్ ట్విట్టర్ లో పేర్కొన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు సుప్రీంకోర్టు తీర్పు తోడ్పడుతుందన్నారు. 15 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టులు, బ్యూరోక్రాట్లు, ప్రజా ప్రతినిధులకు ఇళ్లస్థలాల కేసుపై చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణతో కూడిన ధర్మాసనం విచారించింది.



# బిజెపిలో పాత తరానికి ఇక చెల్లుచీటీ

**పార్టీ మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకునే ప్రయత్నం**
**వెంకయ్య తరవాత గడ్కరీ,రాజ్‌నాథ్ సింగ్‌లకు ఎసరు**
**మోడీ ద్వయం చర్యలతో ఇక కొత్త చరిత్రకు శ్రీకారం**
**పార్టీ కొత్త రూపు సంతరించుకోవడంలో తంత్రం ఇదే**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 23 (సమ సమాజం):** భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. గత ఎనిమిదేళ్లుగా మెల్లగా పాదం మోపిన మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకుంటూ పోతోంది. అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలుకుతోంది. ఇందులో భాగంగా వాజ్‌పేయ్, అద్వానీ నాటి నేతలను గౌరవంగా పక్కకు తప్పిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురళీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనలేరు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్ను సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌కు కూడా కేంద్ర పార్టీలో ప్రమేయం లేకుండా పోయింది. అలాగే గడ్కరీని కూడా తప్పించారు. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం అవుతారు. అంటే వారిని దూరం పెడుతారు. ఇప్పటికే పార్టీలో వీరిక పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్థీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. అనేక సంవత్సరాలపాటు ఏర్పడిన వరుస ఖాళీలను భర్తీచేయకుండా, దాదాపు ఎనిమిదేళ్ళ తరువాత, భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కీలకమైన, అత్యున్నత స్థాయి పార్టీ వేదికలను పునర్వ్యవస్థీకరించింది. పార్లమెంటరీ బోర్డులోనూ, కేంద్ర ఎన్నికల కమిటీలోనూ కొన్ని కొత్త మొఖాలు చేరాయి. అతిరథమహారథులు అనుకున్నవారంతా పక్కకుపోయారు. నెహ్రూను ప్రశంసించినందుకే గడ్కరీమీద కక్షకట్టారని గిట్టనివారు అంటుంటే, అదేపని చేసిన రాజ్‌నాథ్ సింగ్ పార్లమెంటరీ బోర్డులో ఎందుకు కొనసాగుతున్నారని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. ఆరెస్సెస్‌కు వీరవిధేయుడైన నితిన్ గడ్కరీని తొలగించడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. ఎన్నికల రాజకీయాలమీద ఆయన ఇటీవల చేసిన వ్యాఖ్యలు అధినేతలతో పెరిగిన దూరానికి సూచికలు కావచ్చు. ఆయనకు స్వతంత్రంగా పనిచేసుకొనే మంత్రి అనీ, సమర్థుడనీ విపక్షాల్లో సైతం మంచిపేరున్నది. అయినా, మరోపాతతరం నాయకుడు, పార్టీ ఒకప్పటి అధ్యక్షుడు ఇప్పుడు బోర్డుకూ, ఎన్నికల కమిటీకి దూరం కావాల్సి వచ్చింది. ఆయన స్థానంలో, అదే వర్గానికి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్‌కు స్థానం కల్పించడం మహారాష్ట్ర ప్రాధాన్యత తెలియచెబుతోంది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయస్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని ఈ మార్పు చేర్పులతో స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోదీ, అమిత్ షాలు నిలుపుకున్నారు. తక్షణ ఎన్నికల ప్రయోజనాలున్న కర్ణాటక నుంచి యడియూరప్పను కేంద్ర కమిటీలోకి తీసుకున్నారు. గత ఏడాది ఆయనను ముఖ్యమంత్రి పదవినుంచి తప్పించినందుకు మూల్యం చెల్లించుకోకుండా ఉండే ప్రయత్నం చేశారు. యెడ్డీని నిర్ణాయక మండలికి తేవడం ద్వారా, ఎన్నికలు సమీపిస్తున్న ఆ రాష్ట్రంలో ఆయన లేనిదే విజయం కష్టమని గ్రహించినట్టుంది. అలాగే, మధ్యప్రదేశ్ చౌహాన్‌ను వదిలేయడం వెనుక పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. చౌహాన్‌తో ఎన్నికల బరిలో దిగడం కష్టమని పార్టీ భావిస్తున్నదేమో తెలియదు.యూపీ యోగిని ప్రమోట్ చేయకుండా పార్టీ పెద్దలిద్దరూ వదిలేస్తారని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడు యోగి విజయంతోనే, రేపు మోదీ అంటూ మొన్నటి యూపీ ఎన్నికల్లో అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మోదీ తరువాత ఆయనే అని అంతా అనుకుంటున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ చర్యద్వారా ఆయనకూ, ప్రజలకూ స్పష్టమైన సందేశం ఇవ్వదల్చు కున్నట్టుంది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. ప్రతీ ఎన్నికనూ ఓ మహాయుద్ధంగా భావించే మోదీ ద్వయం ఈ కొత్త బృందంతో ఎలా ముందుకు వెళతారన్న దానికన్నా..పార్టీలో తమ ఆధిపత్యంతో సాగేలా చర్యలు తీసుకున్నారు. కొందరు కొత్తతరం నేతలకు అవకాశాలు ఇచ్చారు. తెలంగాణ నుంచి లక్ష్మణ్‌కు అవకాశం ఇవ్వడం ఇందులో భాగమే.

# యాత్రల పేరుతో రెచ్చ గొడుతున్నారు

**(మొదటి పేజి తరువాయి)** ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఎక్కడైన అధికారుల నిర్లక్షం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రంలో 8 ఏళ్లుగా అధికారం లో ఉన్న వారికి ప్రజాసంగ్రామ యాత్ర ఎందుకని ప్రశ్నించారు. ప్రగతి భవన్ గోడలు బద్దలు కొడుతా మంటే.. అధికారం రాదు, జనం గుండెల్లో గూడు కట్టుకుంటే వస్తుందని ఎద్దేవ చేశారు. యాత్రల పేరుతో రెచ్చ గొడుతున్నారని మండిపడ్డారు. ప్రజా సంగ్రామ యాత్ర కాదు ఢిల్లీకి మోకాళ్ళ యాత్ర చేసి రాష్ట్రంకు రావాల్సి నిధులు తీసుకు రావాలని పేర్కాన్నారు.

# గ్రామకంఠ భూములకు శాశ్వత పరిష్కారం

**(మొదటి పేజి తరువాయి)** మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేస్తున్నాం. పల్లె ప్రగతి వంటి పథకంతో గ్రామాల రూపు రేఖలు మార్చుకున్నాం. ధరణి వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భూ సమస్యలకు పరిష్కారం చూపెట్టాం. ఇదే తరహాలో గ్రామ కంఠం భూముల సమస్యలను పరిష్కరించేందుకు సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామకంఠం భూములకు చట్టబద్ధత కల్పించే విధంగా చేస్తూనే, భూములను స్థిరీకరించి, గుర్తించి, వాటి క్రయ విక్రయాలకు వీలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా మెదక్ జిల్లాలోని కొత్తపల్లి మల్లంపేట, మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్నారెడ్డిపల్లి, నంచెర్ల గ్రామ పంచాయతీల్లో పైలెట్ ప్రాజెక్టు చేపట్టామన్నారు. అలాగే స్వామిత్వ పథకం కింద, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం సరస్వతి గూడ, మేడ్చల్ జిల్లా కీసర మండలం గోధుమ కుంట, జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ మండలం, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం అర్లి గ్రామం, కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం దోమకొండ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద డ్రోన్ ల ద్వారా సర్వే ఆఫ్ ఇండియా సహకారంతో గ్రామ కంఠాలకు సంబంధించి కొత్త మ్యాప్ లను సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. ఈ లోగా అధికారులు గ్రామ స్థాయిలో ఎదురువుతున్న సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు.

# పాతబస్తీలో పరిస్థితి ప్రశాంతం

**(మొదటి పేజి తరువాయి)** తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. మీర్?చౌక్, చార్మినార్, గోషామహల్ పరిధిలో మొత్తం 360 మంది ఆర్పీఎఫ్? బలగాలు విధుల్లో ఉన్నాయి. ప్రధాన ప్రాంతాలైన చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, ఫలక్?నుమా, శాలిబండతో పాటు మొగల్?పురా, తలాబ్ కట్టా, రీన్?బజార్ ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలు రాత్రి 8 గంటల లోపే మూసివేయించారు. రోడ్లపై అకారణంగా తిరుగుతున్న వాహనదారులు, పాదచారులను ఇళ్లకు పంపించారు. వీధివీధి గస్తీ వాహనాలతో పెట్రోలింగ్ నిర్వహించారు. అదనపు సీపీ స్థాయి అధికారి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బుధవారం రోజున.. శాలిబండ, సైదాబాద్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో యువకులు ఆందోళన చేశారు. రాజాసింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పరిస్థితి అదుపు తప్పుతుందని భావించి వారిని చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్ చేశారు. యువతను నియంత్రించేందుకు పోలీసులు అప్రమత్తమైనప్పటికీ.. అర్ధరాత్రి కొంతమంది నిరసనకారులు రోడ్లపైకి వచ్చారు. ఈ క్రమంలో ఆందోళనకారులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకున్నారు. చార్మినార్, శాలిబండ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి మూసివేశారు. ఆందోళనకారులు రోడ్డు మీదకు రాకుండా పోలీసుల రాత్రంతా గస్తీ కాశారు.ఇదిలా ఉండగా.. అరెస్ట్? చేసిన యువకులను విడుదల చేయాలని పోలీసులను ఎంపీ అసదుద్దీన్? ఒవైసీ కోరారు. పరిస్థితి సద్దుమణిగాక అర్ధరాత్రి 3 గంటల వేళ 127 మంది యువకులను పోలీసులు విడుదల చేశారు. తెల్లవారుజామున శాలిబండకు వచ్చిన సీపీ సీవీ ఆనంద్.. పరిస్థితిని సమీక్షించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా చూసుకోవాలని సూచించారు. పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కంఠంలో ప్రాణం ఉండగా తెలంగాణను ఆగం కానివ్వను



**(మొదటి పేజి తరువాయి)** మత పిచ్చిల పడి దాన్ని చెడగొట్టుకోవాలా ఆలోచించాలన్నారు. నీచ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తుంటే చూసి ఊరుకోవద్దని పరోక్షంగా బిజెపిని హెచ్చరించారు. ఓట్ల కోసం భారత సొసైటీని గోస పెట్టే పరిస్థితి తెస్తున్నారు. మోదీ ఆగంఆగం అవుతున్నారు. ఉన్న పదవి చాలాదా? అంతకన్న పెద్ద పదవి లేదు కదా..? మన తెలంగాణలో ఎలాంటి కారుకూతలు కూస్తున్నారో ఆలోచించాలి. తెలంగాణ సమాజాం ప్రశాంతంగా ఉంది. అద్భుతమైనటువంటి ప్రశాంత వాతావరణంలో అభివృద్ధి జరుగుతుంది. ఈ దుర్మార్గులు, చిల్లరగాళ్లు, మత పిచ్చిగాళ్ల మాయలో పడొద్దని కేసీఆర్ సూచించారు. తెలంగాణలో అద్భుతమైన రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. తెలంగాణలో చిన్న, సన్నకారు రైతులే అధికమన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణెళినని తెలిపారు. పాత నీటి తీరువా బకాయిలు రద్దు చేసి ఉచితంగా నీరు అందించామని పేర్కొన్నారు. ఉచితంగా నీరు, కరెంట్ అందించామని, రైతుల బకాయిలు రద్దు చేశామని గుర్తుచేశారు. పంట కొనుగోలు చేసి బిల్లులు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇంత అద్భుతమైనా పాలనను తెలంగాణ అందిస్తుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలలో కూడా ఇలా జరుగుతుందని మనం అనుకున్నామా? అని ప్రశ్నించారు. పంటలు పండే తెలంగాణ కావాలా?.. మంటలు మండే తెలంగాణ కావాలా? అని కేసటీఆర్ ప్రశ్నించారు. మంటలు మండే తెలంగాణ అయితే తెలంగాణ దెబ్బతింటుందని కేసీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి సబితా ఇంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ నమోదు

**వివిధ కేసుల్లో నిందితుడిగా అరెస్ట్ చేసి జైలుకు తరలింపు**

**హైదరాబాద్, ఆగస్ట్ 25 (సమ సమాజం):** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేశాక, భారీ భద్రత నడుమ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం చర్లపల్లి జైలుకు తరలించారు. గత ఫిబ్రవరిలో యూపీ ఎన్నికల సందర్భంగా అలాగే ఏప్రిల్ నెలలో శ్రీరామ నవమి సందర్భంగా చేసిన వ్యాఖ్యలపై మంగళ్ హాట్, షాయినాత్ గంజ్ పీఎస్ లలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులకు సంబంధించి పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు. తనను నగర బహిష్కరణ చేయాలని ప్లాన్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తూ రాజాసింగ్ సెల్ఫీ వీడియో విడుదల చేసిన కాసేపటికే పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. అరెస్ట్ వార్త తెలిసి కార్యకర్తలు, అభిమానులు రాజాసింగ్ ఇంటికి భారీగా చేరుకోవడంతో హై టెన్షన్ ఏర్పడింది. సిటీలో మునావర్ ఫారూఖీ ప్రోగ్రామ్ జరగటానికి కారణం టీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలేనని సెల్ఫీ వీడియోలో ఎమ్మెల్యే రాజాసింగ్ పేర్కొన్నారు. తాను వీడియో రిలీజ్ చేయడానికి కారణం మునావర్ ఫారూఖీనే అని స్పష్టం చేశారు. తాను కోర్టు ఆదేశాలు పాటించే వ్యక్తినని.. మహమ్మద్ ప్రవక్తపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని చెప్పారు. హిందూ ధర్మం కోసం ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధమన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని, హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుం దంటే.. అందుకు కారణం ఎంఐఎం నేతలేనని రాజాసింగ్ ఆరోపించారు.

# సాగర్ ఆరుగేట్లు ఎత్తివేత



**నల్లగొండ, ఆగస్ట్ 25 (సమ సమాజం):** నాగార్జునసాగర్ కు వరద కొనసాగుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్ట్ లకు వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. అప్రమత్తమైన అధికారులు సాగర్ 6 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. నాగార్జునసాగర్ ఇన్‌ఫ్లో, ఔట్‌ఎ÷-లో 99 వేల క్యూసెక్కులుగా ఉంది. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 585.60 అడుగులుగా కొనసాగుతుంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ 312 టీఎంసీలుగా ఉండగా, ప్రస్తుతం 299.1660 టీఎంసీలుగా ఉంది.

# బండి సంజయ్ యాత్రకు లైన్ క్లియర్



## అనుమతించిన రాష్ట్ర హైకోర్టు

## నేటి నుంచి తిరిగి ప్రారంభించనున్న బండి

**హైదరాబాద్, ఆగస్ట్ 25 (సమ సమాజం):** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఆయన చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రకు ధర్మాసనం అనుమతి ఇచ్చింది. బండి సంజయ్ తన పాదయాత్ర ఆపాలని పోలీసులు నోటీసులు ఇచ్చారు. దీంతో బండి సంజయ్ హైకోర్టును ఆశ్రయించారు. బండి సంజయ్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మసనం.. పోలీసులు ఇచ్చిన నోటీసులను రద్దు చేసింది. పాదయాత్ర చేసుకోవచ్చని ఆదేశాలు జారీ చేసింది. దీంతో బండి సంజయ్ పాదయాత్రకు రెడీ అయ్యారు. జనగామ జిల్లా జాఫర్‌గడ్ మండలం పాంనూర్ నుంచి పాదయాత్ర చేపట్టేందుకు బీజేపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు ఆయన రాత్రికి పాంనూర్ చేరుకోనున్నారు. రెండు రోజులుగా నిలిచిన దూరాన్ని శుక్రవారం నుంచి ఆయన పూర్తి చేయనున్నారు. బండి సంజయ్ తెలంగాణ వ్యాప్తంగా ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాలో పాదయాత్ర చేశారు. తాజాగా జనగామ జిల్లాలో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. పట్టణ, గ్రామాల్లో రోడ్ షోలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారు. అయితే ఇటీవల ఆయన చేస్తున్న పాదయాత్రను టీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో బీజేపీ, టీఆర్ఎస్ వర్గాలు బాహాబాహికి దిగాయి. ఈ నేపథ్యంలో పాదయాత్రను నిలిపి వేయాలని బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేశారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో బీజేపీ నేతలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం బీజేపీ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటీషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. జనగామ జిల్లాలో ప్రజా సంగ్రామ యాత్రలో ఉన్న బండి సంజయ్.. మంగళవారం ఎమ్మెల్సీ కవిత ఇంటిని ముట్టడించిన ఘటనలో బీజేపీ కార్యకర్తలపై కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ దీక్షకు దిగారు. అయితే దీక్షను భగ్నం చేసిన పోలీసులు బండి సంజయ్ ను వెంటనే పాదయాత్రను నిలిపివేయాలంటూ నోటీసులు ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో బండి పాదయాత్ర చేపడితే శాంతిభద్రతల సమస్య తలెత్తే అవకాశముందని అందులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు పోలీసు నోటీసులను సవాల్ చేస్తూ బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం పాదయాత్రకు ఓకే చెబుతూ ఉత్తర్వులు జారీ చేసింది.

# పోలీసుల అధీనంలోకి పాతబస్తీ



## కర్ఫ్యూను తలపిస్తున్న వాతావరణం

## 360 మందితో మొహరించించిన ఆర్పీఎఫ్? బలగాలు

**హైదరాబాద్, ఆగస్ట్23(ఆర్ఎన్ఎ):** భాగ్యనగరంలో కర్ఫ్యూ వాతావరణం కనిపిస్తోంది. పాతబస్తీని పోలీసులు పూర్తి స్థాయిలో తమ అధీనంలోకి తీసుకున్నారు. ఎక్కడైతే సమస్యాత్మక ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించారు. దీంతో మీర్?చౌక్, చార్మినార్, గోషామహల్ పరిధిలో మొత్తం 360 మంది ఆర్పీఎఫ్? బలగాలు విధుల్లో ఉండగా.. ప్రధాన ప్రాంతాలైన చాంద్రాయణగుట్ట, చార్మినార్, యాకుత్‌పురా, బహదూర్‌పురా, ఫలక్?నుమా, శాలిబండతో పాటు మొగల్?పురా, తలాబ్ కట్టా, రీన్?బజార్ ప్రాంతాల్లో వ్యాపార సముదాయాలు బుధవారం రాత్రి 8 గంటలలోపే మూసివేయించారు. అక్కడ రోడ్లపై అకారణంగా తిరుగుతున్న వాహనదారులు, పాదచారులను ఇళ్లకు పంపించేశారు. వీధుల్లో.. గస్తీ వాహనాలతో పెట్రోలింగ్ నిర్వహించి, అదనపు సీపీ స్థాయి అధికారి బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. అయితే.. ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిన్న రోజున, శాలిబండ, సైదాబాద్ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో యువకులు ఆందోళన చేశారు. పరిస్థితి అదుపుతప్పడంతో పోలీసులు యువకులను అదుపులోతీసుకున్నారు. అయితే.. అరెస్ట్? చేసిన యువకులను విడుదల చేయాలని పోలీసులను ఎంపీ అసదుద్దీన్? ఒవైసీ కోరడంతో.. పరిస్థితి సద్దుమణిగాక అర్ధరాత్రి 3 గంటల వేళ 127 మంది యువకులను కంచన్?బాగ్? పోలీసులు విడుదల చేశారు. ఈనేథ్యంలో.. తెల్లవారుజామున శాలిబండకు వచ్చిన సీపీ సీవీ ఆనంద్?, అక్కడ పరిస్థితిని సమీక్షించారు. ప్రాంతంలో.. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగకుండా చూసుకోవాలని, పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రాజసింగ్ అరెస్ట్‌కు నిరసనగా బేగం బజార్ బంద్

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపారులు

## సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన మద్దతుదారులు

**హైదరాబాద్, ఆగస్ట్ 25 (సమ సమాజం):** వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన హైదరాబాద్ గోష మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్టు చేయడంతో హైదరాబాద్‌లో ఆయన మద్దతుదారులు నిరసన వ్యక్తం చేపట్టారు. రాజాసింగ్ అరెస్ట్‌ను ఖండిస్తూ..రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజాసింగ్ అరెస్ట్‌కు నిరసనగా స్థానికులు బేగం బజార్‌లో సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి స్వచ్ఛంధంగా దుకాణాలు మూసివేశారు. కెసిఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టుపై బేగంబజార్ వ్యాపారులు తీవ్రంగా స్పందించారు. పాత కేసుల్లో రాజాసింగ్ ను అరెస్టు చేసిన వెంటనే మార్కెట్లో దుకాణాలు ఒకదాని తర్వాత మరొకటి వరుసగా మూతపడ్డాయి. రాజాసింగ్ పై పీడీ యాక్ట్ నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించడంతో బేగంబజార్ తోపాటు ముక్తార్ గంజ్, మహారాజ్ గంజ్, కిషన్ గంజ్ తదితర మార్కెట్లో ఉన్న దాదాపు వెయ్యి దుకాణాల వ్యాపారాలు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి రాజాసింగ్ కు మద్దతుగా నిలిచారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ను అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు తరలించిన వెంటనే అఫ్జల్ గంజ్, షాహినాయత్ గంజ్, బేగం బజార్ తదితర మార్కెట్లలో పోలీసు బలగాలను మొహరించారు. ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మరో వైపు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలపై వచ్చి తెరచి ఉన్న దుకాణాలను ముసివేయాలని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు.

# బిజెపిలో చేరిన ఎర్రబెల్లి ప్రదీప్

## కండువా కప్పి ఆహ్వానించిన జెపి నడ్డా



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 25 (సమ సమాజం):** బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా సమక్షంలో ఎర్రబెల్లి ప్రదీప్‌రావు బీజేపీలో చేరారు. ఆయనకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి నడ్డా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌రావు మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీకి మంచి మూమెంట్ ఉందని కొనియాడారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తెచ్చేందుకు కృషిచేస్తానని ప్రకటించారు. ప్రదీప్‌రావు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు సోదరుడు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌తో ఏర్పడిన విభేదాలతో పాటు, తన సోదరుడు దయాకర్‌రావు మంత్రివర్గంలో ఉండడంతో తనకు రావాల్సిన పదవులు రావడం లేదనే భావనలో ప్రదీప్‌రావు ఉన్నట్టు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి బరిలోకి దిగాలని భావించారు. అయితే ఆ స్థానం నుంచి నన్నపునేని నరేందర్‌ను బరిలోకి దింపారు. ఆ టికెట్ దక్కించుకున్న నరేందర్ ఎన్నికల్లో గెలిచారు. అప్పుడే ప్రదీప్‌రావు అసంతృప్తి తెలపడంతో ఎమ్మెల్సీ పదవి ఇస్తామనే హామీతో టీఆర్ఎస్ బుజ్జగించింది. టీఆర్ఎస్‌లో తనకు గుర్తింపు ఇవ్వడం లేదనే కారణంతోనే ఆయన పార్టీకి రాజీనామా చేశారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బృందం ప్రదీప్‌రావుతో పలు దఫాలుగా చర్చలు జరిపి పార్టీలో చేరికకు లైన్ క్లియర్ చేసినట్లు తెలిసింది.

# రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించే కుట్ర



## బిజెపిపై నెపాన్ని నెట్టాలని చూస్తున్న కెసిఆర్

## అధికారిక కార్యక్రమాల్లో ప్రధానిపై విమర్శలా

## కృష్ణా జలాల్లో వాటాపై నాలుక మడతేసింది ఎవరు

## కుట్రలతో పాదయాత్రను ఎందుకు అడ్డుకున్నారు

## సిఎం కెసిఆర్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్, ఆగస్ట్ 25 (సమ సమాజం):** రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించి...ఆ నెపాన్ని బీజేపీపైకి నెట్టే ప్రయత్నంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని బండి సంజయ్ అరోపించారు. దేశంలోని 19 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని..ఆయా రాష్ట్రాల్లో ఎక్కడా ఘర్షణలు జరగలేదన్నారు. తెలంగాణలో వాతావరణం పూర్తిగా మారిపోవడానికి.. హైదరాబాద్‌లో గొడవకు కారణం ఎవరో సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు పక్కా ప్లాన్ ప్రకారమే కమెడియన్ మునావర్ ఫారుఖీని హైదరాబాద్ రప్పించారని తెలిపారు. ట్రిపుల్ తలాక్, ఆయోధ్యపై తీర్పు, ఆర్టికల్ 370 రద్దు చేసినప్పుడు దేశంలో ఎక్కడా మత ఘర్షణలు జరగలేదన్నారు. అభివృద్ధిపై ముఖ్యమంత్రి చర్చకు సిద్ధమా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు. తాము అభివృద్ధి గురించి మాట్లాడితే కేసీఆర్ మతం గురించి మాట్లాడుతున్నారని అన్నారు. దళిత బంధు టీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప ఎవ్వరికీ ఇవ్వలేదని బండి సంజయ్ అన్నారు. ప్రజల్లో బీజేపీకి వస్తున్న ఆదరణను చూసే ప్రజా సంగ్రాయాత్రను అడ్డుకోవడానికి దొంగ కేసులు పెట్టారని మండిపడ్డారు. కావాలనే దాడులు చేయించి అక్రమంగా అరెస్ట్ చేశారని చెప్పారు. దళిత బంధు ఎంత మందికి ఇచ్చారో సమాధానం చెప్పాలన్నారు. ఏండ్లు గడుస్తున్నా పోడు భూముల సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి కాకపోవడానికి కారణం ఎవరో సీఎం కేసీఆర్ వివరణ ఇవ్వాలన్నారు. ముఖ్యమంత్రి ఏం అభివద్ధి చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి పథకానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో స్పష్టంగా చెబుతామన్నారు. మూసీ ప్రక్షాళన... కృష్ణా జలాల వాటా ఏమైందని ప్రశ్నించారు. 575 టీఎంసీలు కృష్ణ జలాలు రావాల్సి ఉండగా.. అప్పటి సీఎంతో కుమ్మక్కై.. 299 టీఎంసీలకు అగ్రిమెంట్ పై సంతకం చేశారని తెలిపారు. ఇప్పుడు సీఎం తమకు 575 టీఎంసీలు రావాలని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. 575 టీఎంసీలపై ఎందుకు ఫైట్ చేయడం లేదన్నారు. రాష్ట్రానికి కేటాయించిన 299 టీఎంసీలైనా ఎందుకు వాడుకోవడం లేదన్నారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయంతో దక్షిణ తెలంగాణ ఎడారిగా మారిందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దాడులు, అక్రమ కేసులతో పాదయాత్రను అడ్డుకోవాలని చూశారని, ప్రభుత్వం ఇకనైనా నికృష్ట ఆలోచనలు మానుకోవాలని హెచ్చరించారు. అధికారిక కార్యక్రమంలో ప్రధానిపై సీఎం కేసీఆర్ ఇష్టానుసారం వ్యాఖ్యానిస్తారా? అని ప్రశ్నించారు. పాలమూరు ప్రాజెక్ట్‌ను మోదీ ఆపారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలో కేసీఆర్ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని సంజయ్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఎడారిగా మారడానికి కేసీఆరే కారణమని ధ్వజమెత్తారు. పంటలు కావాలా?, మంటలు కావాలా? అని కేసీఆర్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వరి వేస్తే ఉరి అని చెప్పింది కేసీఆర్ కాదా?.. లిక్కర్ స్కామ్ ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించట్లేదు? అని ప్రశ్నించారు. బీజేపీ పేరు చెప్పుకుంటూ కేసీఆరే ఘర్షణలు రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా మతఘర్షణలు లేవని బండి సంజయ్ తెలిపారు.

# ఓటరుతో ఆధార్ నమోద ప్రక్రియ

## చురుకుగా బోగస్ ఓట్ల ఏరివేత● రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న కార్యక్రమం



**హైదరాబాద్, ఆగస్ట్ 25 (సమ సమాజం):** ఓటర్‌ను ఆధార్‌తో నమోదు చేయించే ప్రక్రియ జరుగుతోంది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఫోన్‌లకు ఆధార్ నమోదు కోసం మెసేజ్‌లు వస్తున్నాయి. దీంతో ఓటరు కార్డుతో ఆధార్ నమోదు ద్వారా బోగస్ ఓట్లను అరికట్టాలని అధికారులు నిర్ణయించారు. ఒక వ్యక్తి ఒకే ఓటు హక్కు ఉండాలనేది ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఆధార్ నమోదుకు చర్యలు తీసుకుంటున్నారు.ఓటరు జాబితాను పక్కాగా రూపొందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్ ద్వారా డబుల్ ఓట్లు కలిగిన వారిని గుర్తించి జాబితాను రూపొందిస్తున్నారు. జాబితా సిద్ధం కాగానే జిల్లా కలెక్టర్‌కు సమాచారం ఇచ్చి వాటిని తొలగిస్తారు. ఇలా ప్రతి జిల్లాలో చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నగరంతో సహా అనేక ప్రాంతాల్లో ఓట్ల నమోదు,ఆధార్ అనుసంధాన ప్రక్రియ కొనసాగుతోంది. చాలామంది నివాసాలు మారడంతో రెండు, అంతకుమించి చోట్ల ఓటుహక్కు ఉంటోంది. కొంతమంది పిల్లల చదువు, ఉద్యోగరిత్యా పట్టణాల్లో నివాసం ఉంటున్నారు. సొంత గ్రామాల్లో ఓటు హక్కుతో పాటు నివాసం ఉంటున్నచోట సైతం వీరు ఓటు హక్కు వినియోగంచుకుంటున్నారు. దీంతో గ్రామ పంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపాల్టీ ఎన్నికల్లో సైతం ఓటు హక్కు వినియోగించు కుంటున్నారు. ఇలాంటి వాటిని నివారించడానికి ఎన్నికల సంఘం శ్రీకారం చుట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన ఫొటో సిమిలర్ ఎంట్రీస్ సాఫ్ట్‌వేర్‌తో ఇటువంటి వాటికి చెక్ పెట్టే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రెండు చోట్ల ఒకే ముఖ కవలికలు ఉంటే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు వీరిని గుర్తిస్తున్నారు. ఇలా రెండుచోట్ల ఓటుహక్కు ఉన్న వారందరినీ గ్రామాలు, వార్డుల వారీగా గుర్తించనున్నారు. ఇలా రెండేసి ఓటరు జాబితాలో ఉన్న వారిని ఒక చోట ఓటు హక్కు తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. .అలాగే ఇతరరాష్టాల్లోక్రూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎలాంటి అవకాశం లేకుండా అధికారులు పక్కాగా చర్యలు తీసుకుంటున్నారు. ఓటరుకార్డు ఉన్న వారు ఫారం-6లో పూర్తి వివరాలు నింపి సంబంధిత బీఎల్‌వోలకు అందజేస్తే వాటిని క్రోడీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నమోదు చేసిన వెంటనే ఓటరు ఫోన్‌కు మెసేజ్ వస్తుంది. వీటితో పాటు డబుల్ ఓటరు కార్డులున్న వారికి ఇప్పటికే సమాచారం అందించి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# చలన చిత్రం




## వంద కోట్ల క్లబ్ లో నిఖిల్ సినిమా

యంగ్ హీరో నిఖిల్ ఎట్టకేలకు అనుకున్నది సాధించాడు. అందరూ గర్వపడేలా ఒక చిన్న సినిమాను పాన్ ఇండియా రేంజ్ లో నిలబెట్టి వంద కోట్ల క్లబ్ లో జాయిన్ చేశాడు. నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ జంటగా చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కార్తికేయ 2. ఆగస్టు 12 న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. ఇటు సౌత్ లోనే కాకుండ నార్త్ లోనూ కార్తికేయ తన సత్తా చాటింది. 10 రోజుల్లో వంద కోట్ల కల్బ లో జాయిన్ అయ్యి రికార్డు సృష్టించింది. ఒక చిన్న సినిమాగా రిలీజ్ అయిన కార్తికేయ 10 రోజుల్లోనే ఈ రికార్డును అందుకోవడం విశేషం. నిఖిల్ ఎట్టకేలకు ఈ మార్క్ ను బద్దలుకొట్టాడు. ఇక ఈ సక్సెస్ ను అభిమానులతో సెలబ్రేట్ చేసుకోవడానికి చిత్ర బృందం రెడీ అవుతోంది, 100 కోట్ల సక్సెస్ ను కర్నూల్ లో ఆగస్టు 26 న జరుపుతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. చందు మొండేటి- నిఖిల్ కాంబోలో వచ్చిన కార్తికేయ ఎంత ఘనవిజయం సాధించిందో.. అంతకు మించి దానికి సీక్వెల్ గా వచ్చిన కార్తికేయ 2 కూడా అంతకు మించి విజయాన్ని అందుకోవడం చాలా విశేషమని చెప్పాలి. ఏదిఏమైనా ఈ సినిమాతో నిఖిల్ కెరీర్ లో ఒక బిగ్గెస్ట్ హిట్ చేరింది. ఇక ఈ సినిమా తరువాత నిఖిల్ రేంజ్ మారిపోతోంది అంటున్నారు ఇండస్ట్రీ వర్గాలు. మరి ముందు ముందు నిఖిల్ ఈ రేంజ్ ను ఎలా కాపాడుకొంటాడో చూడాలి.



## అనుపమ పరమేశ్వరన్‌కు కరోనా

హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్‌కు కరోనా సోకింది. ఇటీవలె కార్తికేయ-2 ప్రమోషన్స్‌లో భాగంగా చాలా సార్త్, సౌత్ సహా చాలా ప్రాంతాలు చుట్టేసింది. ఈ క్రమంలో జలుబు, దగ్గు వంటి లక్షణాలు బయటపడంతో పరీక్షలు చేయించుకోగా కరోనా పాజిటివ్ అని తేలినట్లు తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం ఆమె ఇంట్లోనే ఐసోలేషన్‌లోకి వెళ్లిందట. కాగా ఇక సినిమాల విషయానికి వస్తే.. కార్తికేయ-2 సినిమాతో భారీ హిట్టు కొట్టిన అనుపమ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. నిఖిల్‌తో ఆమె నటించిన 18 పేజెస్ చిత్రం ఏప్రిల్ 18న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే కార్తికేయ-2తో హిట్ అందుకున్న ఈ జోడీ మరోసారి హిట్ పెయిర్‌గా నిలుస్తారా లేదా అన్నది చూడాల్సి ఉంది.



## 'గీత'సెప్టెంబర్ 9కి వాయిదా

గ్రాండ్ మూవీస్ పతాకంపై ఆర్. రాచయ్య నిర్మించిన విభిన్న కథాచిత్రం 'గీత'. ప్రముఖ దర్శకుడు వి. వి. వినాయక్ శిష్యుడు విశ్వ ఈ చిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. 'మ్యూట్ విట్నెస్' అన్నది ఈ చిత్రానికి ఉప శీర్షిక. ఈ సినిమాను ఇదే నెల 26న విడుదల చేయాలని దర్శక నిర్మాతలు తొలుత భావించారు. అయితే ఇప్పుడది సెప్టెంబర్ 9కి వాయిదా పడింది. ఈ సందర్భంగా ఈ చిత్రం ఆడియో విడుదల వేడుక హైదరాబాద్ లోని దసపల్లాలో అత్యంత ఘనంగా జరిగింది. హెబా పటేల్ టైటిల్ రోల్ ప్లే చేసిన ఈ చిత్రంలో ప్రముఖ నటుడు సునీల్ ముఖ్యపాత్ర పోషించగా, సాయి కిరణ్ విలన్ గా నటించారు. సుభాష్ ఆనంద్ సంగీత సారథ్యం వహించిన 'గీత' చిత్రంలోని గీతాలకు సాగర్ సాహిత్యం సమకూర్చారు. ప్రముఖ ఆడియో సంస్థ టిప్స్ ఈ చిత్రం ఆడియో హక్కులు దక్కించుకుంది. 'గీత' చిత్రం ఆడియో ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, మాజీ మంత్రి పి. శివారెడ్డి తనయుడు పి. గిరిధర్ రెడ్డి, ప్రముఖ నిర్మాతలు మల్లిడి సత్యనారాయణరెడ్డి, తుమ్మలపల్లి రామత్యనారాయణ, సెవెన్ హిల్స్ సతీష్ కుమార్, యువ దర్శకుడు డైమండ్ రత్నబాబు, ప్రియ, సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, కెమెరామెన్ క్రాంతికుమార్, డిస్ట్రిబ్యూటర్స్ పోలిశెట్టి, డివిడి విజయ్ తదితరులు పాల్గొన్నారు. వీరంతా ఈ సినిమా ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు. హీరో సునీల్, హీరోయిన్ హెబా పటేల్, జనక్ రాజ్, ప్రియా ఇలాంటి కాన్సెప్ట్ బేస్డ్ చిత్రంలో నటించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. దర్శకుడుగా విశ్వ, నిర్మాతగా రాచయ్యలకు ఉజ్వల భవిష్యత్ ఉందని పేర్కొన్నారు.



## కీలక రోల్‌లో కీర్తి..

కీర్తీసురేష్‌కి కోలీవుడ్, టాలీవుడ్‌లలో వరుస అవకాశాలు తలుపు తడుతున్నాయి. మహానటి చిత్రంలో అద్భుతమైన నటనను ప్రదర్శించి జాతీయ ఉత్తమ నటి అవార్డును గెలుచుకున్న ఈ అమ్మడు ఈ తరువాత నటించిన కొన్ని హీరోయిన్ సెంట్రిక్ కథా చిత్రాలు నిరాశ పరచడంతో ఇక లాభం లేదనుకుందేమో గ్లామర్‌కు మారిపోయింది. అలా కొన్ని చిత్రాల్లో గ్లామర్ పాత్రలకే పరిమితం అయిన కీర్తీసురేశ్ ఇటీవల తమిళంలో సానికాగితం అనే చిత్రంలో డీగ్లామర్ పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలను అందుకుంది. అందులో ఈమె పోలీస్ పాత్రలో నటించింది. కాగా తాజాగా మరోసారి లాఠీ చేత పట్టడానికి రెడీ అవుతోంది. ఈ బ్యూటీ తాజాగా తమిళంలో జయంరవికి జంటగా నటించడానికి సిద్ధం అవుతోంది. ఈ చిత్రం ద్వారా ఆంటోని భాగ్యరాజ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈయన ఇంతకు ముందు హీరో, విశ్వాసం, అన్నాత్తే చిత్రాలకు కథా రచయితగా పని చేశారు. ఇంతకు ముందు అడంగ మరు, భూమి వంటి విజయవంతమైన చిత్రాలను నిర్మించిన హోమ్ మీడియా మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈనెల 29న ఈ చిత్రం ప్రారంభం కాబోతోంది. కాగా ఇందులో నటి కీర్తీసురేష్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా నటించనున్నట్లు సమాచారం. కాగా ఈ చిత్రంతో పాటు ఉదయనిధి స్టాలిన్‌కు జంటగా మామణిదన్ చిత్రంలోనూ కీర్తీసురేశ్ కథానాయికగా నటిస్తోంది. మారి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై మంచి అంచనాలు ఉన్నాయి.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in